# ఇంతేసంగతులు!

— జి. ఎస్. సూ

చిరంజీవి సూర్యానికి చి॥సౌ పద్మావతి నిచ్చి

ఇంటిదగ్గర్నుంచి వచ్చిన శుభలేఖని పదే పదే చూసుకున్నాడు సూర్యం అతని స్నేహితులకూ — తోటి ఉద్యోగస్థులకు ఇచ్చేందుకు కొన్ని శుభలేఖలు పంపాడు అతని తండ్రి

సూర్యానికి ఆ శుభలేఖవైపు చూస్తున్న కొద్దీ ఏదో ఆనంద లోకాల్లో విహరిస్తున్నట్లుగా అనిపించసాగింది. 'పెళ్ళి' — లోకంలో ఏ ఇతర మాటల్లో లేనంత తీయదనం వుంది దానిలో. పెళ్ళితో ప్రతీవాళ్ళకి జీవితం—సరికొత్త జీవితం మొదలవుతుంది. అసలు జీవితం అనేదానికి అర్థం అర్థమైన బ్రతుకులూ కాదంటాడు సూర్యం.


ప్రతి ఒకరివి జీవితాలు కావు-కాలేవు!

కాని - అలా అనుకునేందుకు మన సొప్పక తామనుభవిస్తున్న ఏదో ఒ బ్రతుక్కి జీవితం అని పేరు పెట్టేసుకు టారు చాలామంది. సూర్యాని వన్నీ వే అభిప్రాయాలు.

బ్రతుకులో కష్టాలూ - బాధలూ భయాలూ అతి సామాన్యమే అయినా— వాటిని మరిచిపోయేటంతటి మధురమైన సుఖాలు పొందాలి-పొందగలగాలి. అదీ జీవితం అంటాడు అదే'—అప్పుడే అది జీవితం అవుతుందంటాడు.

అలాంటి మధరమైన జీవితాన్ని ఇచ్చేది పెళ్ళి — ఇవ్వగలిగేది భార్య'! తనలో భాగం కోరుతూ—

తనకి లభించే ప్రతీ విషయంలోనూ భాగం పంచుకుంటూ— మలయమారుతంలా — చిరుజల్లులా చల్లని వెన్నెల్లా వెచ్చటి ఊహల్లా బ్రతుకులోకి మగవాడికి తోడుగా అడుగు పెడ్తుంది—



ర్య!

కాదు—జీవితం!

చి॥సౌ పద్మావతి నిచ్చి

శుభలేఖలోకి చూశాడు సూర్యం!

తను అసలైన జీవితం గడపాలి—
ిడిపి తీరాలి!

గడుపుతాడు తనకి తెల్సు—పెళ్ళి
చూపుల్లో పద్మని చూసిన ప్రథమ క్షణం
లోనే తనకా అదృష్టం వుందని తెల్సు
కున్నాడు. నిర్ణయించుకున్నాడు. అలా
జీవితాన్ని తీర్చిదిద్దగల సామర్థ్యం ఆమెలో
వుంది .. చక్కటి రూపు పద్మది!
చక్కటి—కమ్మని మనసు పద్మది!
తీయనైన-సరళమైన మాటతీరు పద్మది!

పద్మ తన భావి జీవిత భాగస్వామిని
అవుతుంది! పెళ్ళితో తనదిగా-తన సొత్తుగా
—తనామె స్వంతంగా—

పద్మ పద్మ ...పద్మ

సూర్యంలో ఊహాల సౌధం అంత
స్థులు వేస్తోంది .

* * *

"ఏమండీ!" పద్మ.

"ఊఁ ఏమిటి పద్మా?" సూర్యం.

"మరి "

"మ్ మరి?"

"నేనంటే మీకెందుకింత అభిమానం?"

"పిచ్చిపద్మా! జీవితంమీద మమకారం
ఎవరికుండదూ? నువ్వు నా జీవితానివి
పద్మా! పద్మకళ్ళలో మెరుపు. ఆ మెరు
స్తున్న కళ్ళల్లోంచి రెండు ముత్యాలు రాలి
పడ్డాయి ఆనందంతో!

"అయితే—మీరు నా జీవితం అన్న
మాట!"

సూర్యానికి ఆనందం ...
కుంది. పద్మని గాఢంగా హృదయానికి
హత్తుకున్నాడు.

మూరో మాటూ—

డాబామీద, తెల్లని చల్లని పాలవెన్నెల్లో
పద్మని చూస్తూ — అప్సరసలా
అందంగా మెరిసిపోతున్న ఆమెని...కాదు-
ఆమె పెదాలని అతి సున్నితంగా

"ఊఁ...చాల్లెండి!" అదోలానవ్వుతూ
పైటతో పెదాలను వత్తుకుంటూ దూరంగా
జరిగి కూర్చుంది పద్మ.

"ఇంత అమృతం దాగుందేమిటీ
చిన్నటి మరీ పల్చటి పెదాల్లో?" సూర్యం
మళ్ళీ పద్మకుదగ్గరగా జరుగుతూ అన్నాడు.

"మ్ మ్ " సుతారంగా సిగ్గు
పడుతూ నవ్వింది పద్మ ఆడతనం ఉట్టి
పడేలా! సూర్యం మురిసిపోయాడా నవ్వు
చూసి—

ఒకరోజు ప్రొద్దున్నే—

వంట చేసుకుంటూంటే దువ్వెనపుచ్చు
కుని వెళ్ళాడు తల దువ్వమంటూ—

"బావుంది! మరీ చిన్నపిల్లాడైపోతున్నా
రేమిటి బాబూ రోజురోజుకీ" చీరచెంగుతో
చేతులు తుడుచుకుని — దువ్వెన అందు
కుంటూ అంది.


"ఏం? నేను నీకు చిన్న పిల్లాణ్ణేకదా?"
చిలిపిగా అన్నాడు.

"మరే పాపం! బుజ్జిపాపాయి కదూ?"

అందంగా తల అదోలా ఊపుతూ
అంది.

"ఏం, ఎందుక్కానూ? . కానన్నావ్
కనుక పైనేస్తున్నాను." సూర్యం తల

భూలోకంలో యమలోకం!




ముసురుకుంటున్నాయి అతన్ని.

కాసేపు అలా వీధిలోకి వెళ్ళివస్తే ఇవన్నీ మర్చిపోవచ్చు ననుకున్నాడు. లేచి బట్టలు వేసుకుని - కొన్ని శుభలేఖలు చేత్తో పుచ్చుకున్నాడు దగ్గర్లో వున్న కొందరు స్నేహితు లెవరికైనా యివ్వచ్చు నని. రూముకి తాళం వేసి బయల్దేరాడు.

రోడ్డునపడి నడుస్తూంటే కొంచెం మనసు తేలికపడినట్లనిపించింది సూర్యానికి నాలుగు దాటుతుంది టైము. ఎండ పోయి వాతావరణం చల్లబడింది. పిల్లలూ పెద్దలూ - జంటలూ యిళ్ళల్లోంచి బయట పడ్డారు. పార్కులకీ, సినిమాలకీ, షికార్లకీ. అందమైన జంటల్ని చూస్తూంటే సూర్యంలో ఊహలు కదిలాయి. పద్మని తనప్రక్కన ఊహించుకుని నడవసాగాడు ఒకళ్ళ చేతులు ఒకళ్ళు పట్టుకుని నడుస్తూంటే వంటరి వాళ్ళకి జెలసీతో క కుట్టి పోవాలి. చల్లటి సాయంకాలాలు చల్లగా హాయిగా గడిచిపోవాలి.

తాను అదృష్టవంతుడు కావాలి పద్మని అదృష్టవంతురాల్ని అనుకు టంతగా సుఖపెట్టాలి. లోకానికి పద్మా సూర్యంల దాంపత్యం ఒక ఉదాహర కావాలి. అంతలా ఉండాలి'' అ ఆలోచిస్తూనే నడుస్తున్నాడు సూర్య అలా నడుస్తూనే స్నేహితుడింటిముం కొచ్చి ఆగాను.

లోపల ఎక్కడో ఉన్నాడేమె రామం! మెట్లెక్కుతూ మూసిన త పుల్ని చూసి అనుకున్నాడు.

" మీకేం మీరు హాయిగా రోజ్లా ఆఫీసులో కూర్చుంటారు. వెధవ కొంప

ఁదాయించలేక మధ్య నా ప్రాణం శోంది ఛీ పాడు బతుకూ—"

రామం భార్యలాగుంది సాధిస్తున్నట్లు ట్లాడుతోంది. మధ్య మధ్య వెక్కిళ్ళు-ప న సన్నగా ఏడుస్తున్న శబ్దం!

"ఒసేవ్' నోర్మూస్తావా లేదా? ంటే ఏమిటి నీకొచ్చిన కష్టం? అక్క-, నే నొక్కణ్ణీ కష్టపడిపోతున్నట్లు వెధ కుపూ నుప్పునూ, ఎంతసేపూ బియ్యం, 'లూ, పాలడబ్బాలూ—నాశార్థం!!ఛీ నరకం చూపిస్తున్నారు కదే వ్వాసూ—ఆ పాడు పిల్లలూ. ఇంత న్నా ఉరేసుకు చస్తే నయం!!" 'మం అరుస్తున్నాడు.

అతని కంఠంలో బాధ, కోపం, తుకుమీద అసహ్యం ఇంకా ఏమేమో శితమై ఉన్నాయ్!!

"అవును మరి — కట్టుకున్నప్పుడు ేములా ఉంది ఈ ఆలోచన. కట్టుకున్న ాన్నీ కన్న పిల్లల్నీ ' పోషించలేనివాళ్ళు పెళ్ళెందుకు చేసుకోవాలీ? పిల్లల్నెందుకు నాలి? మీరొక్కరే చావటం దేనికీ? ాకూ—ఈ పిల్లలకీ కూడా గుక్కెడు విషం యిచ్చి మీరేమైన కండి శని విరగడౌతుంది" రామం భార్య ఏడుపు స్వరం హెచ్చిస్తూ అంది క్షణంసేపు నిశ్శబ్దం!

తర్వాత రామం భార్యని కొడుతున్న చప్పుడు. దాంతో రామం భార్య గొల్లు మంది. అంతవరకూ తల్లీ - తండ్రీ పోట్లాట చూస్తున్నారేమో—దాని పర్యవ సానం కళ్ళారా చూసి పిల్లలు కూడా ఏడ వటం మొదలుపెట్టారు.

సూర్యం మెట్లు దిగాడు. ఇక్కడ కూడా ఇంతే సంగతులా?

మనసులోనే వాపోయాడు. అతనికి ఇంక ఎక్కడికీ వెళ్ళ బుద్ధవ్వలేదు. రూముకి తిరిగి వచ్చేశాడు.


సూర్యం బుర్ర పన్చేయ్యటం లేదు. టైము చూసుకున్నాడు ఐదున్నర దాటింది. రూములో ఇలా ఒంటరిగా కూర్చుంటే పిచ్చెక్కిపోవటం ఖాయం!

ఏదైనా పిక్చర్‌కి వెళితే—సూర్యం అనుకున్నాడు. అలా అనుకున్న వెంటనే మళ్ళీ రూముకి తాళంవేసి బయలుదేరాడు.

రిక్షా ఎక్కి గుర్తొచ్చిన ధియేటరు పేరు చెప్పి పోనివ్వమన్నాడు. సినిమా మొదట్లో బాగానే వుంది. కాని—చివర మరీ వొళ్ళు జలదరించేలా వుంది. హీరోయిన్ ఒక పేదవాణ్ణి పెళ్ళాడుతుంది పెళ్ళి చేసుకున్న కొన్నాళ్ళకి అతను చచ్చిపోతాడు, అర డజను పిల్లల్ని భార్యకి మిగిల్చి. అక్క ణ్ణుంచి వాళ్ళని సాకేందుకు అష్టకష్టాలు పడుతుందామె. కూలి పని చేస్తుంది అన్ని రకాలుగాను శ్రమపడుతుంది పిల్లల కోసం!!

అయినా ఆమె సమస్యలు—పిల్లలకి అన్నం దొరకని సమస్యలు అడుగడుగునా భయపెడ్తుంటాయి! వేధించి వేపుకు తింటూనే వుంటాయ్. ఏడుస్తుందామె— చూసేవాళ్ళ గుండెలు చెరువయ్యేలా! తన లోని కన్నీళ్ళు అన్నీ ఇంకిపోయేలా. కాని. అవేమీ ఆమెకి ఓదార్పునివ్వవ్! ఆమె సమస్యలకు పరిష్కారం ఇవ్వవ్. చివరకు చిటికెడు విషం — దొరికిన నాలుగు మెతుకుల్లో కలిపి పిల్లలకు పెట్టి

భూలోకంలో యమలోకం!




తాను తింటుంది. అంతా అతి దారుణంగా చచ్చిపోతారు.

సూర్యానికి బ్రతుకంటే మొదటిసారిగా చెప్పలేనంత విరక్తి కలిగింది. మనసుకి శాంతి కలుగుతుందని సినిమాకి వచ్చాడు. అక్కడ ఇంతే సంగతులు! ఇవే సంగతులు!!

అక్కయ్య—! రామం కుటుంబం!!—సినిమాలో!!! అన్ని చోట్లా ఇంతే సంగతులు, ఇలాంటి సంగతులు దేశంలో చాలా చోట్ల వినిపిస్తాయన్నమాట తిరిగితే. అయితే తాను అనుకున్న జీవితం పొందలేడా? ఎక్కడా దొరకదా??

శుభలేక కళ్ళముందు నిలిచింది.

చిరంజీవి సూర్యానికి—చి॥ సౌ॥ పద్మావతి నిచ్చి—

పెళ్ళి!—పద్మావతితో తనకి! — తనకి తోడుగా పద్మ! పద్మతోబాటు మరి కొందరు తమకి తోడుగా!!

అందరితో — అందర్నీ, అక్కయ్య లాగో లేకుంటే రామంలాగో అదీ కాకపోతే సినిమాలోలా—

సూర్యం కళ్ళు తెరచే భయంకరమైన పీడకలని కంటున్నాడు—

వణుకు పుట్టించే ఊహ అది—

*　　*　　*

పద్మ దీనంగా నుంచుని వుంది చేతులో పిల్లాడు—చెంగు పట్టుకుని చిన్నపిల్ల. ఉయ్యాల్లో పాలకోసం గుక్కపెడుతున్న మరో నెలల గుడ్డు! గదిలో ఓ మూల ఒదిగి ఒదిగి చిరుగుల వోణిని-వోణిలోని యవ్వనాన్ని దాచుకునేందుకు వృధా యత్నం చేస్తూ సిగ్గుతో చితికిపోతూ పెద్దమ్మాయి నుంచుని వుంది. సూర్యానికి ఏం చేయటానికీ తోచటంలేదు. అతని మెదడులో సమస్యలు — మనసంతా



'రామరాజ్యంలో రక్తపాతం'లో
కృష్ణ, జానకి.

ప్రశ్నలు. పద్మవైపు చూశాడు. నిశ్శబ్దంగా గుడ్లనీరు కక్కుతోంది. ఏవీ?—ఏమై పోయాయి తన ఊహలూ—కలలూ?

ఇంతకు ముందు జీవితంగురించి అల్లుకున్న ఆశల గీతాలూ, కవితలూ, కథలు.. కట్టుకున్న మేడలు-??

ఛీ రామంని చూసయినా బుద్ధితెచ్చుకున్నానా? లేదు.

అక్కయ్యని చూసి—లేదు, లేనేలేదు.

ఇప్పుడనుకుంటే లాభం ఏముందీ? తన సంగతీ అంతే అయ్యిందీ—

అబ్బ—తనదీ బ్రతుకేనా? కనీసం సగటు బ్రతుకేనా కాదే!

ఎలా—ఇలాగేనా—ఇంతేనా?

* * *

ఊహ కరిగిపోయింది .... కాని ఆ ఊహలో భయం మిగిలిపోయింది .... ఆ భయంతో మనసులోనే అనుకున్నాడు.

ఊహూ....ఇలా మాత్రం కాకూడదు. ఇలా అయితే—ఇదే మాదిరిగా జరిగితే-తను బ్రతకలేడు - ఆ బ్రతుకును తను సహించనూలేడు. ఊహకే భయంకరంగా ఉందే! అనుభవంలో నరకం నయం అనిపిస్తుందేమో.

అక్కయ్య వ్రాసిన ఇంతే సంగతులు తన కెదురవ్వకూడదు—, రామం ఇంట్లో విన్న వింగతులు తన జీవితంలో తారసపడకూడదు. తన బ్రతుకు సినిమాలోలా దారుణంగా ముగియకూడదు.

ఈ సంగతులు మారాలి. మరో సంగతులకి స్వాగతం చెప్పాలి. రోజుల్నిబట్టి—కాలాన్నిబట్టి. కాని అదెలా?

రోడ్డంతా రంగు రంగుల దీపాలతో వెలిగిపోతోంది. సూర్యం చుట్టూచూశాడు. ఎదురుగా నాలుగు రోడ్ల కూడలిలో—ఓ మూలగా పెద్దబోర్డు—దానిమీద మూడు సరళరేఖలు కలిసిన ఆకారం!

సూర్యానికి సమాధానం దొరికింది. సంగతులు మారేందుకు-మార్చేందుకు.

ఆ బోర్డుని చూస్తూ మెల్లగా నవ్వుకున్నాడు.

ఆ నవ్వు హాయిగా వుంది!

ఆ మూడు సరళరేఖలు కల్సిన ఆకారం ఎర్రగా వుంది!! ★